క్లుప్తంగా

'ఇందిరమ్మ' ప్రొసీడింగ్స్ అందజేత



జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు నల్లకుంటలో 11మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్‌ను చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత అందజేశారు. ప్రొసీడింగ్స్ అందించడంతోపాటు ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలని సూచించారు. అధికారులు సూచించిన విధంగా నిర్మాణాలు ఉండాలన్నారు. కార్యక్రమంలో హౌజింగ్ ఏఈ ఖాజామైనోద్దీన్, వార్డు అధికారి శివకుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్ష్మమ్మ, స్వప్న, సత్యనారాయణ, పద్మ, తహసీన్ పాల్గొన్నారు.

లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి



నవాబ్‌పేట: లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటాలని ఎంపీడీఓ జయరాంనాయక్ సూచించారు. మంగళవారం మండలంలోని మల్లారెడ్డిపల్లిలో వన మహోత్సవంలో భాగంగా గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. ప్రతిఇంటి ముందు మొక్కలు నాటుకోవాలని అలాగే పొలాల్లో నాటుకునే మొక్కలు గ్రామాల్లో నర్సరీలలో అందు బాటులో ఉన్నాయని సూచించారు. ఇండ్లముందు నాటుకునే పూలు తదితర మొక్కలకు అడిగినవారికి పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ నసీర్‌అహ్మద్, ఏపీఓ జ్యోతి తదితరులు ఉన్నారు.

నేడు డీలర్ల సమావేశం

గండీడ్: తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11గంటలకు మండలంలోని డీలర్ల సమావేశం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ మల్లికార్జున్‌రావు తెలిపారు. సమావేశానికి మండలంలోని గ్రామాల డీలర్లు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. లబ్ధిదారులకు సంబంధించిన పూర్తి వివరాలు, స్టాకు రిజిష్టర్లు, లెసెన్సు తదితర వివరాలతో సమావేశానికి హాజరు కావాలన్నారు.

విద్యుత్ ఏఈ పర్యటన



జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో విద్యుత్ ఏఈ వీరన్న పర్యటించారు. కౌన్సిలర్ ఉమాశంకర్‌గౌడ్ ఫిర్యాదు మేరకు డీఈ ఆదేశాలు జారీ చేయడంతో ఆయన వార్డులో పర్యటించి విద్యుత్ సమస్యలు పరిశీలించారు. సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. ఆయనవెంట వార్డు కౌన్సిలర్ ఉన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ



అడ్డాకుల: మూసాపేట మండలం తుంకినీపూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం అదే గ్రామానికి చెందిన ఆవుల శేఖర్, హేమలత దంపతులు తమ కోడలు క్రితిక జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు, పెన్సిళ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఈ సందర్భంగా హెచ్‌ఎం పద్మ కోరారు. ప్రతి ఏడాది శేఖర్ దంపతులు విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు బోయ రాములు, నాగరాజు, నగేశ్ తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



గండేడ్: మండలంలోని సల్కర్‌పేట్ ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ మల్లికార్జున్ రావు మధ్యాహ్న భోజనం పరిశీలించారు. గతవారం కలెక్టర్ విజయేందిర బోయి సల్కర్‌పేట్‌లో అంగన్‌వాడీ, పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి అసంతృప్తితోపాటు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యమైన భోజనాలు అందించాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన మంగళవారం ఉదయం ఉన్నత పాఠశాలకు చేరుకుని వంటలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ఎంఈఓ జనార్దన్ ఉన్నారు.

ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలి

- కలెక్టర్ విజయేందిరబోయి
- చిన్నాయపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన



చిన్నాయపల్లిలో ఇందిరమ్మ లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి, అధికారులు

మహమ్మదాబాద్: నిరుపేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునేలా అధికారులు ప్రోత్సహించాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నాయపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇళ్లు నిర్మించుకోవాలని, ఎన్ని గజాల్లో నిర్మాణాలు చేపడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. తగిన సమయంలో బిల్లులు చెల్లిస్తున్నారా? ఇసుక సమయానికి అందిస్తున్నారా అని అధికారుల ముందు లబ్ధిదారులను అడిగారు. మొత్తం గ్రామంలో 140 ఇళ్లు మంజూరు కాగా 96 ఇళ్లకు మార్కింగ్ చేయగా.. 43 ఇళ్లు బేస్‌మెంట్, 20 ఇళ్లు గోడలు, 8 ఇళ్లు స్లాబ్ వరకు పూర్తి చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. స్లాబ్ వేసుకున్న వారికి ఎన్ని డబ్బులు వచ్చాయని ఆరా తీయగా.. రూ.4 లక్షలు వచ్చాయని లబ్ధిదారులు తెలిపారు. ఇళ్లకు ఎంతఖర్చు అవుతుందని కలెక్టర్ అడుగగా రూ.8 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలుపుగా.. లబ్ధిదారులకు ఇసుకను ఫ్రీగా అందించాలని సూచించారు. ట్రాక్టర్ లేబర్ కిరాయిలు తగ్గించుకోవాలని, ఇల్లు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు నిర్మించుకునేలా ఇందిరమ్మ కమిటీలు అవగాహన కల్పించాలని సూచించారు.

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

మహమ్మదాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడికి వచ్చిన రైతులు, ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. భూ సమస్యలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు త్వరగా ఇవ్వాలని ఆదేశించారు. ఇతర సమస్యలపై కార్యాలయంలో ఇచ్చిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి పరిష్కారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ పీడీ భాస్కర్, తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, డీటీ చంద్రశేఖర్, ఆర్‌ఐ హైమద్, మడలాధికారులు తదితరులు ఉన్నారు.

ఇళ్ల నిర్మాణానికి మార్కవుట్ చేయాలి

చిన్నచింతకుంట: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులకు మార్క్ చేసి వెంటనే పనులు ప్రారంభించాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులపై ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. అనంతరం చిన్నచింతకుంట, ఏదులాపురం ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదప్రజలకు సొంతింటి కలను సాకారం చేయాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టిందని, అందుకు అధికారులు మార్కవుట్ ఇచ్చే పనులు ప్రారంభించి రెండుమూడు రోజుల్లో వందశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇట్టి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఎంపీఓ అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

పీయూ క్యాంటీన్ తెరవాలని వినతి



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పీయూలో నూతనంగా నిర్మించిన క్యాంటీన్ భవనాన్ని వెంటనే తెరవాలని కోరుతూ ఏబీవీపీ నాయకులు రిజిస్ట్రార్ రమేశ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పీయూలో క్యాంటీన్ నిర్మాణం పూర్తయి ఏళ్లు గడుస్తున్నప్పటికీ దానిని తెరవకపోవడంతో విద్యార్థులు తీవ్రం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిత్యావసర వస్తువుల కోసం యూనివర్సిటీ దాటి బయటికి వెళ్లి కొనుక్కోవాల్సి వస్తుందని, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వీలైనంత త్వరగా క్యాంటీన్‌ను తెరవాలని కోరారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ రమేశ్‌బాబు మాట్లాడుతూ భవనాన్ని నిర్మించిన కాంట్రాక్టర్ ఇంకా యూనివర్సిటీకి అప్పగించలేదని, వీలైనంత త్వరగా తెరిపించేందుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సంగీత, వేణుగోపాల్, నాగేశ్, రవితేజ, ఓంప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

కొరటాల సత్యనారాయణకు ఘననివాళి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: చేనేత కార్మికులు, రైతు సంఘాల ఆవిర్భావం నుంచి అలుపెరుగని పోరాటాలు చేసిన కామ్రేడ్ కొరటాల సత్యనారాయణ వర్ధంతిని సీపీఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి రాములు మాట్లాడు తూ.. కొరటాల సీపీఎం పార్టీకి చేసిన సేవలను గుర్తి చేసుకున్నారు. ప్రజాపోరాటాలు నిర్వహిస్తూ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికై సేవలు అందించారన్నారు. కొరటాల సత్యనారాయణ ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రామ్‌రెడ్డి, కురుమూర్తి, చంద్రకాంత్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

కామ్రేడ్ దాసరి కిష్టన్న సేవలు మరువలేనివి



మహబూబ్‌నగర్ న్యూటౌన్: కామ్రేడ్ దాసరి కిష్టన్న యాదవ్ తన జీవితాన్ని పేదల కోసం అంకితం చేశారని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు అజయ్‌కుమార్ యాదవ్ అన్నారు. స్థానిక టీఎన్‌జీఓ భవనంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కమ్యూనిస్టు నాయకుడు దాసరి కిష్టన్న 19వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 40ఏళ్లుగా సీపీఐలో వివిధ హోదాల్లో పనిచేశారని, పేదల ఇండ్ల స్థలాలు, భూ పోరాటాలు, తాగునీటి కోసం, అటవీ సంపదను పేదలకు అందించేందుకు ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. నిజమైన పేదల నాయకుడిగా తుదిశ్వాస వరకు ఎర్రజెండా నీడలో పనిచేశారని, ఆయన ఆశయాల సాధనకు పని చేయాల్సిన అవసరముందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్, సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు,సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి, నాయకులు రామ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, దాసురామ్, వెంకట నర్సయ్య యాదవ్, పాండురంగం పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలి

దేవరకద్ర: దివ్యాంగ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీఈఓ ప్రవీణ్‌కుమార్ సూచించారు. మంగళవారం దేవరకద్రలోని విలీన విద్యా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దివ్యాగ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ప్రతివారం ఫిజియోథెరఫీ చేయించాలని సూచించారు. ప్రభుత్వం అందించిన మెటీరియల్‌ను సద్వినియోగం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాసులు, ఎంఈఓ బలరాం, సీఎంఓ బాలుయాదవ్, హెచ్‌ఎంలు నాగేంద్రమ్మ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

టై బెల్టులు పంపిణీ

కోయిల్‌సాగర్ ప్రాథమిక పాఠశాలలో ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన రాజశేఖర్‌రెడ్డి అల్లుడు డాక్టర్ యశ్వంత్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మమ్మ సాయంతో 87 మంది విద్యార్థులకు టై, బెల్టులు డీఈఓ చేతుల మీదుగా అందజేశారు.



దివ్యాంగ విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీఈఓ ప్రవీణ్‌కుమార్

రక్షణ లేకుండా విధులు నిర్వహించొద్దు



దేవరకద్రలో మాట్లాడుతున్న ఎస్‌ఈ పీవీ రమేశ్

దేవరకద్ర: విద్యుత్ సిబ్బంది ఎలాంటి రక్షణ కవచం లేకుండా విధులు నిర్వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మహబూబ్‌నగర్ జిల్లా విద్యుత్ ఎస్‌ఈ పీవీ రమేశ్ హెచ్చరించారు. మంగళవారం దేవరకద్ర విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా విద్యుత్ అధికారులు, లైన్‌మెన్‌లు, ఆపరేటర్స్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌ఈ మాట్లాడుతూ.. విద్యుత్ సిబ్బంది భద్రతా విషయంలో నియమాలు పాటించాలని, రక్షణ కవచాలు ధరించి పనులు చేయాలని కోరారు. దేశంలో రోడ్డు ప్రమాదాల తర్వాత అత్యధికంగా విద్యుత్‌తోనే అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. దీనికి విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్నారు. ఉప కేంద్రాల్లో పనిచేసే లైన్‌మెన్‌లు జూనియర్ లైన్‌మెన్‌లు విధిగా రక్షణ సామగ్రి ధరించి విధులు నిర్వహించాలని కోరారు. విద్యుత్ తీగలకు ఆనుకొని భవన నిర్మాణాలు చేపట్టకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపడితే విద్యుత్ సరాఫరా నిలిపివేయాలని తెలిపారు. అనంతరం లైన్‌మెన్‌లు, ఆపరేటర్లకు క్యాపులు, గ్లౌజ్‌లు, బూట్లు, ఎర్త్ రాడ్‌లు పంపిణీ చేశారు. సమావేశంలో డీఈ లక్ష్మణ్, ఏఈ సంతోష్, ఏఈలు శ్రీకాంత్, సురేశ్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో కొంరెడ్డిపల్లివాసుల అఖండ భజన

గండేడ్: తిరుమలలో అఖండ హరినామస్మరణలో కొంరెడ్డిపల్లి వాసులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన పబ్బతి ఆంజనేయస్వామి భజన మండలి వారికి హరినామస్మరణలో పాల్గొనాలని పిలుపు రావడంతో సోమవారం తిరుమల చేరుకున్నారు. మంగళవారం అఖండ హరినామస్మరణ ఆడిటోరియంలో భజన మండలి సభ్యులు 4గంటలపాటు భజన పాటలతో ఉర్రూతలూగించారు. శ్రీవారి ఆలయంలో శ్రీవారిని కొలుస్తూ భజనలు చేశారు. ప్రతినెలా రెండు నెలలకోసారి కార్యక్రమానికి హాజరవుతామని భజన మండలి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భజమండలి అధ్యక్షుడు కేశవులు, రాజు, శ్రీను, నారాయణ, సాయిరెడ్డి, వెంకటయ్య, కృష్ణయ్య, విట్టలయ్య, పెంటయ్య, ఫీల్డ్ అసిస్టెంటు కుర్మయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



తిరుమలలో భజన చేస్తున్న కొంరెడ్డిపల్లి వాసులు

గిరిజనాభివృద్ధికి పాటుపడుతున్న ట్రైకార్ చైర్మన్

స్టేషన్ మహబూబ్‌నగర్: రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ పాటుపడుతున్నారని జిల్లా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ లింగం నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. లింగంనాయక్ తదితరులు బర్త్‌డే కేక్‌కట్ చేశారు. లింగంనాయక్ మాట్లాడుతూ.. బంజారా జాతిలో చైతన్యం కోసం బెల్లయ్య నాయక్ ఉమ్మడి రాష్ట్రంలో పాదయాత్ర చేపట్టి సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. మేమెంతనో మాకంత వాట నినాదాంతో తండాలు, గూడెంలను పంచాయతీలుగా సాధించడంలో బెల్లయ్య నాయక్ కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. రాష్ట్ర గిరిజన ఫైనాన్స్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న ఆయన భవిష్యత్‌లో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, గద్వాల జిల్లా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ శివనాయక్, మహబూబ్‌నగర్ పట్టణ అధ్యక్షుడు రవినాయక్, తుల సీరాం నాయక్, రాంచందర్ నాయక్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.



కేక్‌కట్ చేస్తున్న లింగంనాయక్ తదితరులు

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

మహబూబ్‌నగర్ రూరల్: అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ నాయకులు రమేశ్‌బాబు, లక్ష్మణ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆదేశానుసారం మహబూబ్‌నగర్ నగర పాలక సంస్థలోని 11వ వార్డులో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వారు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ సంధ్య, బిల్ కలెక్టర్ రాజశేఖర్, గృహ నిర్మాణశాఖ ఇంజినీర్ రవి తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



నవాబ్‌పేటలో కేక్ కట్‌చేస్తున్న డాక్టర్ శ్రావణ్



డాక్టర్లను సన్మానిస్తున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు

జడ్చర్ల టౌన్: పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం డాక్టర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో డాక్టర్లను సన్మానించారు. కార్యక్రమానికి జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ సంపత్‌కుమార్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో డాక్టర్లు రాంరెడ్డి, సుజీత్‌కుమార్ అగర్వాల్, శ్రీధర్‌రెడ్డి, విజయలక్ష్మి, దినేశ్ జవహర్, సీనియర్ సిటిజన్ ఫోరమ్ సభ్యులు, లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే వాసవీక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలువురు డాక్టర్లను శాలువా, మెమొంటోతో సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చిత్తనూరి రామకృష్ణతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

నవాబ్‌పేట: మండల కేంద్రంలోని ప్రాథమిక కేంద్రంలో గీతాంజలి పాఠశాల విద్యార్థులు మండల వైద్యాధికారి శ్రావణ్‌తో కేక్‌కట్ చేయించారు. అలాగే సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో మండల వైద్యాధికారితోపాటు మండలంలోని గ్రామీణ వైద్యసేవకులను సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు నర్సింహులు, సభ్యులు వెంకటేశ్వరప్ప, పండరినాథ్, సతీశ్, చిన్న స్వామి, ఆర్‌ఎంపీల సంఘం నాయకులు శివాజీ, అమర్‌సింగ్, వెంకటేశ్, శ్రీనివాస్ ఉన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక శివశక్తినగర్‌లో మంగళవారం సీసీ రోడ్డు పనులను ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీసీ నిర్మాణం పనులను నాణ్యతగా నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్‌అక్తర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్, ఎల్లంగారి భరత్‌కుమార్, ఫహీం, పాతూరి కుమార్, కుర్వ నరేశ్, ముత్రం, రవి, ఖలీల్, ముజీబ్, హాదీ, అనిత తదితరులు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్

పైపులైన్ లీకేజీకి మరమ్మతు



షాషాబ్‌గుట్ట రోడ్డులో మరమ్మతు పనులను పరిశీలిస్తున్న కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి



పైపులైన్‌ను బాగు చేస్తున్న సిబ్బంది

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: మెయిన్ రోడ్డు నుంచి షాషాబ్‌గుట్టకు వెళ్లే మార్గంలో మిషన్ భగీరథ పథకం పైపులైన్‌కు ఏర్పడిన లీకేజీని మంగళవారం మున్సిపల్ అధికారులు బాగు చేయించారు. ఘటనా స్థలాన్ని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9న చేపట్టే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసేలా లేబర్ కోడ్‌లు అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని, కార్మికులంతా ఐక్యంగా ప్రతిఘటించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 9న కార్మికులంతా రోడ్లపైకి వచ్చి తమ నిరసన కేంద్ర ప్రభుత్వానికి తెలిసేలా సమ్మెలో పాల్గొనాలన్నారు. కార్మికుల హక్కులను హరించేలా తీసుకొస్తున్న లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకొని కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్, నాయకులు రాజ్‌కుమార్, హమాలీ యూనియన్ నాయకులు ఆంజనేయులు, రాజు, రామాంజనేయులు, వెంకటయ్య, కేశప్ప తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నల్లవెల్లి కురుమూర్తి

ఎట్టకేలకు బీటీరోడ్డు ఏర్పాటు



జడ్చర్ల: మున్సిపాలిటీ పరిధిలోని బండమీదిపల్లి నుంచి శంకరాయపల్లి తండా వరకు ఎట్టకేలకు బీటీరోడ్డు ఏర్పాటైంది. ఎంతోకాలంగా బీటీరోడ్డు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ క్రమంలో బీటీ పనులు పూర్తి కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అసంపూర్తిగా వదిలేశారు!



భూత్పూర్: మండలంలోని కొర్లవంపుతండాలో పాఠశాల అదనపు గదుల నిర్మాణం పనులు అసంపూర్తిగా వదిలేశారు. ఎనిమిదేళ్ల క్రితం బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు గదుల అవసరాన్ని దృష్ట్యా రెండు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. సదరు నిర్మాణ కాంట్రాక్టర్ మంజూరు చేసిన నిధులతో నిర్మాణం చేపట్టి వదిలేశారు. పురాతన భవనంలోనే పాఠశాల కొనసాగుతుంది. అధికారులు చర్యలు తీసుకొని అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పూర్తి చేయాలని తండావాసులు కోరుతున్నారు.

కూలేందుకు సిద్ధంగా..!



భూత్పూర్: మండలంలోని పోతులమడుగులోని అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరుకున్నది. ఎప్పుడు కూలుతోందో తెలియని పరిస్థితి నెలకొంది. గతంలో జీపీ భవనం ఉండగా ప్రస్తుతం పోతులమడుగు అంగన్‌వాడీ కేంద్రం–3 సెంటర్ నిర్వహిస్తున్నారు. భవనం పురాతనంగా ఉండటంతో మరమ్మతులు చేపట్టారు. అంగన్‌వాడీ కేంద్రంతో పాటు పోస్టాఫీసు కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. పోస్టాఫీసుకు గ్రామస్తులు ఫించన్లు, ఉపాధి హామీ కూలీలు కూలి డబ్బులు తీసుకోవడానికి వస్తుంటారు. వర్షాకాలం కావడంతో వర్షాలు అధికంగా కురియడంతో ఎప్పుడు కూలిపోతుందో తెలియని భయాందోళనలకు గురవుతున్నారు. అధికారులు చొరవ తీసుకొని అంగన్‌వాడీ భవనం, పోస్టాఫీసును ప్రస్తుత జీపీ భవనంలోకి మార్చాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

మద్దూరు: విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టాలు, భద్రతపై షీటీం ఆధ్వర్యంలో మంగళవారం పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేస్తే చర్యలు, డ్రగ్స్, గంజాయి వాడకం వల్ల కలిగే అనర్థాలు, సెల్‌ఫోన్ వినియోగం, సైబర్ నేరాలు, తదితర అంశాలను వారికి వివరించారు. విద్యార్థులకు ఏదైనా సమస్య వస్తే డయల్ 100కు గానీ, షీ టీం నెంబర్ 87126 70398 కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
మహబూబ్‌నగర్ మహ్మద్ తౌసిఫ్ అలీ - 73969 95582
కోస్గి కె. రమేష్ - 99486 98552
జడ్చర్ల సి. ఆంజనేయులు - 80966 88450

సాక్షి – పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :
శ్రీశైలం - 97051 35557
వెంకటయ్య - 90108 69797